


బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కార్తీక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆర్.గోపాల్, సీపీఐ పార్టీ నేతలు, మహిళలు

# కారు జోరు.. విపక్షాల బేజారు

- ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్
- గడపగడపకు వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్న శ్రేణులు
- మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ ముందుకు
- స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్న ప్రజలు

ఆర్కేపురం, నవంబర్ 24 : సబితాఇంద్రారెడ్డితోనే మహేశ్వరానికి భరోసా అని బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి తెలిపారు. సీపీఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ ఆర్.గోపాల్, ఎన్టీఆర్‌నగర్, భగత్‌సింగ్‌నగర్‌కు చెందిన సీపీఐ పార్టీ నేతలు, యూత్, ప్రజా సంఘాల నేతలు శుక్రవారం సరూర్‌నగర్ డివిజన్ అశోక్ ఫంక్షన్‌హాల్‌లో కార్తీక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల మధ్య ఉండే సబితాఇంద్రారెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వేల కోట్ల రూపాయల నిధులు తెచ్చి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సభ విజయవంతంతోనే సబితాఇంద్రారెడ్డి గెలుపు ఖాయమైందన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి సబితాఇంద్రారెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ఇస్మాయిల్, మహబూబ్, హఫీజ్, పాపయ్య, నూర్ జహ, ప్రకాశ్, శ్రీను. శ్రావణి, కుమార్, నరేశ్, బాగిరెడ్డి, విజయ, సరిత, అనూష, శివ తదితరులు ఉన్నారు.



ప్రచారానికి వస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డికి నృత్యాలతో స్వాతగం పలుకున్న గిరిజన మహిళలు



రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

### దివ్యాంగుల ఓటు మంత్రి సబితా ఇంద్రారెడ్డికే..

బడంగ్‌పేట, నవంబర్ 24: మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డిని గెలిపించుకుంటామని దివ్యాంగుల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తీర్మాణం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ద్వారానే దివ్యాంగులకు న్యాయం జరుగుతుందని దివ్యాంగుల నాయకులు ఏ.రామకృష్ణ, మహేశ్, శ్రీనివాస్, కురుమూర్తి, దుర్గమ్మ, రమాదేవి, ఆంజనేయులు, విజయ కుమార్, రాము, ప్రవీన్, లింగస్వామి విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. దివ్యాంగులకు ఫించన్‌తో పాటు ట్రై సైకిళ్లను అందజేసిన్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగుల భవన నిర్మాణానికి స్థలం కేటాయించారని.. భవన నిర్మాణం ఇస్తామని మంత్రి అభయం ఇచ్చారని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులు బీఆర్ఎస్‌కు ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.

### అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

ఆర్కేపురం, నవంబర్ 24: నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించిన బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సబితాఇంద్రారెడ్డిని గెలిపించుకుంటే అన్ని విధాలుగా బాగుటుందని బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు చామల శైలజారెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో శుక్రవారం ఆర్కేపురం డివిజన్‌లో ఇంటింటికీ తిరుగుతూ నియోజకవర్గంలో సబితాఇంద్రారెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి సబితాఇంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపంచాలని ఓటర్లను అభ్యరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు లిక్కి ఊర్మిళారెడ్డి, రాజ కుమార్, మహిళలు పాల్గొన్నారు.

### బ్రహ్మరథం పడుతున్న ఓటర్లు

ఆర్కేపురం, నవంబర్ 24: గ్రీన్‌హిల్స్ కాలనీలో బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నాగేశ్ ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెంబర్తి శ్రీనివాస్, ఎండీ.జాహెద్, మంచు కొండ శ్రీను తదితరులు ఉన్నారు.

### మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతోనే అభివృద్ధి

మహేశ్వరం, నవంబర్ 24: మంత్రి సబితా ఇంద్రారెడ్డి కృషి పట్టుదలతోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని పెండ్యాల గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మంత్రి రాజేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.




పెండ్యాలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మంత్రి రాజేశ్, తదితరులు



బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డిని గెలిపిస్తామని ప్రచారం చేస్తున్న దివ్యాంగుల నాయకులు



ప్రచారం చేస్తున్న చామల శైలజారెడ్డి, తదితరులు



ఇంటింటి ప్రచారంలో పెండ్యాల నాగేశ్, పెంబర్తి శ్రీనివాస్

## విద్యార్థులు జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవాలి



విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై అవగాహన కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత చాగంటి శ్రీనివాస్

మహేశ్వరం, నవంబర్ 24: విద్యార్థులు జ్ఞాపక శక్తిని పెంపొందించుకొని చదువులో రాణించాలని ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, కేంద్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత చాగంటి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మంఖాల్ ఉన్నత పాఠశాలలో 10వ తరిగతి విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదివిన విషయాలను గుర్తుపెట్టుకునే విధంగా విద్యార్థులకు సింపుల్ టెక్నిక్‌లను వివరించారు. పరీక్షలకు వెళ్లేముందు విద్యార్థులు ఎటువంటి టెన్షన్ లేకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్, పూర్వ విద్యార్థి రాచూరి శ్రీనివాస్‌గుప్తా విద్యార్థులు పాల్గొన్నారు.